- రాజ్‌భవన్ వీడండి.. పోలీసులతో బెంగాల్ గవర్నర్
- జార్ఖండ్ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు నక్సల్స్ మృతి
- గూగుల్ క్రోమ్‌లో వెబ్ పేజీలను ఇక వినొచ్చు
- ఎయిరిండియా భోజనంలో బ్లేడ్ ప్రత్యక్షం!
- మాంసపు బియ్యం.. దక్షిణ కొరియాలో సృష్టి

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



మంగళవారం TUESDAY 18.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 13 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి


మంగళవారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-52. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి ఉదయం 6-25 వరకు, తదుపరి ద్వాదశి. నక్షత్రం: స్వాతి పగలు 3-56 వరకు. వర్జ్యం: రాత్రి 9-53 నుంచి రాత్రి 11-35 వరకు. రాహుకాలం: పగలు 3-34 నుంచి సాయంత్రం 5-12 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-13 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-12 నుంచి రాత్రి 11-55 వరకు. అమృతకాలం: ఉదయం 6-22 నుంచి ఉదయం 8-06 వరకు. రామలక్ష్మణ ద్వాదశి, కూర్మ జయంతి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# కరెంట్-తీగలపై కాకి లెక్క..!

## విద్యుత్తు కావాలట.. లైన్ చార్జీలు ఇవ్వొద్దట.. లెక్కకు పనికిరాని సర్కారీ లీకు వీరులు



మనం మార్కెట్‌కు పోతే ఏం చేస్తం? కావాల్సిన సామాన్లు ఏ దుకాణంలో ఉన్నయో తెలుసుకుంటం. ఏమేం కావాల్నో ఎంచుకుంటం. వాటి ధర ఎంతో కనుక్కుంటం. తగ్గించాలని బేరమాడుతం. నచ్చిన వాటిని కొనుక్కుంటం. బిల్లు ఎంతైందో లెక్కవేసి, దుకాణదారుకు డబ్బులు చెల్లిస్తం.

ఆ తర్వాత ఏం చేస్తం? కొన్న సామాన్లను ఇంటికి ఎట్ల తీసుకుపోవాల్నా అని ఆలోచిస్తం. ఆటోనో, ట్రాలీనో కిరాయికి మాట్లాడుతం. ఇంటికి సామాన్లు చేరవేసినందుకు పైసలు ఇస్తం. అంతే కదా!

ఇది ఎవరికి తెల్వని సంగతి? దీనికింత రాయాలా? అనుకుంటున్నారా? మనందరికీ తెలుసు. కానీ రాజకీయ కక్షతో కళ్లు మూసుకుపోయిన మన రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం ఇంత చిన్న విషయం కూడా తెల్వడం లేదు! అదేమిటో తెలుసుకోవాలంటే మీరు ఈ కథనం చదవాల్సిందే

- కేసీఆర్ లేఖతో ఆత్మరక్షణలో ప్రభుత్వ పెద్దలు!.. ఆరోపణలు డొల్లేనని తేలడంతో కొత్త ఎత్తులు
- ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు కొనుగోలుతో రాష్ట్రానికి 6వేల కోట్ల నష్టమంటూ తప్పుడు ప్రచారం
- ఎక్కడ కరెంటుకొన్నా సరఫరా చార్జీలు తప్పనిసరి.. దాన్నీ నష్టంగా చూపేందుకు ఆపసోపాలు
- యూనిట్ ధర రూ. 3.90గా ఉండగా.. ఎక్కువకు కొన్నట్టు చూపిస్తూ బురదచల్లే యత్నం

హైదరాబాద్, జూన్ 17 (నమస్తే తెలంగాణ): 'పిచ్చి కుదిరింది, రోకలి తలకు చుట్టండి' అన్నాడట వెనకటికి ఒకడు. మన రాష్ట్ర ప్రభుత్వం తీరు కూడా అలాగే ఉంది. విద్యుత్తు విచారణ కమిషన్ వ్యవహారంపై 'ఇదేం కమిషన్, మీదేం విచారణ?' అని నిలదీస్తూ, నాటి తెలంగాణలో విద్యుత్తు సంక్షోభం, తాము తీసుకున్న చర్యలు, తత్ఫలితంగా కలిగిన ప్రయోజనాలను వివరిస్తూ, గణాంకాలు, డాక్యుమెంట్ల సాక్ష్యమిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాసిన లేఖతో దిమ్మదిరిగి మైండ్ బ్లాంకైన కాంగ్రెస్ పార్టీ-ప్రభుత్వం ఆ తప్పు నుంచి బయటపడడానికి మరిన్ని తప్పులు చేసి అభాసుపాలవుతున్నది. జరగని నష్టం జరిగినట్టు చూపించడానికి అష్టకష్టాలు పడుతూ అభాసుపాలవుతున్నది. కేసీఆర్ సూటిగా వేసిన ప్రశ్నలకు, స్ట్రెయిటుగా జవాబు చెప్పలేని ప్రభుత్వం, 'ఆయన రాసిన లేఖ గురించి మేమేం చెప్పేది లేదు. కమిషనే చూసుకుంటది. న్యాయస్థానం చూసుకుంటది' అని ఒకవైపు సన్నాయి నొక్కులు నొక్కుతూనే, మరోవైపు లీకుల లాకులు తెరుస్తున్నది. ఇందులో భాగంగా సోమవారం (యథాప్రకారం) రాత్రి ప్రభుత్వం నుంచి ఒక లీకు విడుదలైంది. బాకా పత్రికలు, ఛానెళ్ల కోసమని వేరే చెప్పనక్కర్లేదు! అందులో ఏం ఉందంటే... 'ఛత్తీస్‌గఢ్ విద్యుత్‌తో తెలంగాణ విద్యుత్తు సంస్థలు అంచనాలకు మించి నష్టపోయాయాట! ఒప్పందం ప్రకారం ఒక్క యూనిట్ ధర రూ.3.90 మాత్రమే అని చెప్పున్నప్పటికీ ఈ విద్యుత్తు కొనుగోలుతో రాష్ట్ర విద్యుత్తు సంస్థల నడ్డి విరిగినంత పనైందట. కరెంటు కొనేందుకు చేసిన చెల్లింపులతో పాటు, ట్రాన్స్‌మిషన్ లైన్ ఛార్జీలు రూ.1362 కోట్లు కూడా కలిపితే యూనిట్‌కు రూ.5.64 దాకా ఖర్చయ్యిందట. అందువల్ల చెప్పుకొన్న రేటు కంటే, వడ్డించిన ఛార్జీలతో దాదాపు రూ.3110 కోట్లు అదనపు భారం పడినట్లయిందట'' ఇదీ ఆ లీకు వరుస! ఇది చూస్తుంటే అసలు ఈ ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు కరెంటు గురించి ఓనమాలైనా తెలుసా? అన్న సందేహం కలుగుతున్నదని విద్యుత్తురంగ నిపుణులు విస్మయం › 2వ పేజీలో

# జాబ్ క్యాలెండర్ జాడేది?

## నిరుద్యోగ హామీల అమలేది?..2 లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది?

- గ్రూప్-1 మెయిన్‌కు 1:100 చొప్పున అనుమతించాలి
- గ్రూప్-2, గ్రూప్-3లో అదనపు పోస్టులను కలపాలి
- కాంగ్రెస్ నాయకుల కాళ్లు పట్టుకున్నా కనికరించడం లేదు
- హామీ ఇచ్చిన 4 వేల ఆసరా పింఛన్ ఇంకెప్పుడిస్తరు?
- అంగన్‌వాడీ, ఆశ వర్కర్లకు 1వ తేదీనే జీతాలు చెల్లించాలి
- కేసీఆర్ బొమ్మ ఉన్నదని సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ఆపేశారు
- వ్యూస్ కోసం నాయకుడి నిబద్ధతను దెబ్బతీయొద్దు: హరీశ్





హైదరాబాద్, జూన్ 17 (నమస్తే తెలంగాణ): ప్రజలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల విషయంలో ఓడ దిగే వరకు ఓడ మల్లప్ప, ఓడ దిగినంక బోడ మల్లప్ప అన్నట్టుగా కాంగ్రెస్ వ్యవహారశైలి ఉన్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు నిరుద్యోగులను రెచ్చగొట్టిన కాంగ్రెస్.. ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. గ్రూప్-1లో మెయిన్‌కు 1:100 చొప్పున అవకాశం కల్పించాలని, గ్రూప్-2, గ్రూప్-3లో అదనపు ఉద్యోగాలను కలపాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలు గతంలో కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేసినవేనని, వాటిని అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని తెలిపారు. నిరుద్యోగులు కాంగ్రెస్ నేతల కాళ్లపై పడినా కనికరించడం లేదని మండిపడ్డారు. ఇచ్చిన మాట నిలుపుకోవాలని, లేకపోతే హస్తం పార్టీకి నిరుద్యోగులే తగిన గుణపాఠం చెప్తారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గ్రూప్-1, గ్రూప్-2 అభ్యర్థులు, నిరుద్యోగులు బీఆర్‌ఎస్ కార్యాలయం వద్దకు వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారని తెలిపారు. 'పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ దగ్గరికి వెళ్తే.. అంతా ప్రభుత్వం చేతుల్లో ఉన్నదని అంటున్నారు. ప్రజాదర్బార్‌కు వెళ్లి చిన్నారెడ్డి కాళ్లపై పడినా కనికరించడం లేదు. నిరుద్యోగులకు మాట ఇచ్చిన కోదండరాం దగ్గరికి వెళ్లినా స్పందన లేదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న భట్టి విక్రమార్క 1:100 మందికి అవకాశం ఇవ్వాలని అడిగారని, మరీ ఇప్పుడేం చేస్తున్నారని ప్రశ్నించారు. పరీక్షకు.. పరీక్షకు.. రెండు నెలల వ్యవధి ఉండాలని గతంలో కాంగ్రెస్ నాయకులు చెప్పారని, కానీ ఇప్పుడు › 3వ పేజీలో

### నిరుద్యోగుల తరఫున ప్రభుత్వానికి 5 డిమాండ్లు

1. గ్రూప్-1 మెయిన్‌కు 1:50 కాకుండా 1:100 చొప్పున అవకాశం ఇవ్వాలి.
2. గ్రూప్-2కు 2 వేల ఉద్యోగాలు, గ్రూప్-3లో 3 వేల ఉద్యోగాలు అదనంగా కలుపుతామన్న మాటను నిలబెట్టుకోవాలి.
3. పరీక్షకు పరీక్షకు మధ్య 2 నెలల గ్యాప్ ఉండాలి.
4. ఏడాదిలోగా 2 లక్షలు ఉద్యోగాలిస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చి ఆరునెలలైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఆ రెండు లక్షల ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారో చెప్పాలి.
5. 25 వేల పోస్టులతో కాకుండా 11 వేల పోస్టులతో డీఎస్సీ ఎందుకు ప్రకటించారు. మొత్తం 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలి.

> నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ దగ్గరికి వెళ్తే.. అంతా ప్రభుత్వం చేతుల్లో ఉన్నదని అంటున్నారు. ప్రజాదర్బార్‌కు వెళ్లి చిన్నారెడ్డి కాళ్లపై పడినా కనికరించడం లేదు. మాట ఇచ్చిన కోదండరాం దగ్గరికి వెళ్లినా స్పందన లేదు. దాంతో గ్రూప్-1, గ్రూప్-2 అభ్యర్థులు, నిరుద్యోగులు బీఆర్‌ఎస్ కార్యాలయం వద్దకు వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. **- హరీశ్‌రావు**

**గ్రూప్స్ పరీక్షలపై ఒత్తిడి తెండి**

గ్రూప్-1 మెయిన్‌కు 1:100 మందిని అనుమతించేలా ప్రభుత్వాన్ని నిలదీయండి
మాజీ మంత్రి హరీశ్‌రావుకు అభ్యర్థుల వినతి › 3



బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమిస్తూ అధికారిక లేఖను అందజేస్తున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో ఎంపీ దీవకొండ దామోదర్‌రావు

# బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా సురేశ్‌రెడ్డి

## నియమించిన కేసీఆర్.. కృతజ్ఞతలు తెలిపిన కేఆర్

## ఉభయసభల సెక్రటరీ జనరల్‌లకు అధికారిక లేఖ

హైదరాబాద్, జూన్ 17 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డిని పార్టీ అధినేత కేసీఆర్ నియమించారు. రాజ్యసభలో పార్టీ ఫ్లోర్ లీడర్‌గానూ సురేశ్‌రెడ్డి వ్యవహరించనున్నారు. ఈ నియామకలను తెలియజేస్తూ రాజ్యసభ, లోక్‌సభ సెక్రటరీ జనరల్‌లకు కేసీఆర్ లేఖలు రాశారు. ప్రస్తుతం ఈ హోదాల్లో కే కేశవరావు కొనసాగుతున్న విషయం తెలిసిందే. పార్టీ పార్లమెంటరీ నేతగా నియమించినందుకు కేసీఆర్‌కు సురేశ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో సురేశ్‌రెడ్డిని రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్‌రావు, ఇతర ఎంపీలు, పార్టీ నేతలు అభినందించారు.

# నామినేటెడ్ పోస్టుల్లో ప్రతిష్టంభన

- అనర్హులకు ఇచ్చారంటూ కాంగ్రెస్ నాయకుల నుంచి ఫిర్యాదు › 2
- పనితీరు బట్టి ఇవ్వాలన్న అధిష్ఠానం.. ప్రకటిత జాబితాలో మార్పులు
- తాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే జీవోలు ఇవ్వాలంటూ దీపాదాస్ మెలిక


# 'నీట్'గా చీటింగ్

## ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో అక్రమాల డొంక

- గుజరాత్, బీహార్‌లో పేపర్ లీక్ మూలాలు రుజువు
- లక్షలు దండుకొని అంగడి సరుకుగా ప్రశ్నపత్రం
- 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- పదిరోజుల ముందు ఎన్నికల ఫలితాల రోజే రిజల్ట్స్
- అవకతవకల నుంచి దృష్టి మళ్లించేందుకేనా ఈ ప్లాన్?
- చివరకు అక్రమాలు జరిగినట్టు ఒప్పుకొన్న కేంద్రమంత్రి

> ఏడాది కిందట.. కొందరు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగుల నిర్వాకంతో గ్రూప్-1 పరీక్షాపత్రం లీక్ అయ్యింది. విషయం బయటకు రాగానే ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించిన అప్పటి కేసీఆర్ ప్రభుత్వం మెరుపు వేగంతో దోషులను పట్టుకొన్నది.

ఏడాది గడిచింది. కేంద్రంలో నీట్ పేపర్ లీకైంది. బీజేపీ పాలిత గుజరాత్‌లో, ఎన్డీయే పాలిత బీహార్‌లో లీక్ చేసినట్టు నిందితులే ఒప్పుకున్నారు. 30 లక్షలకొకటి చొప్పున ప్రశ్నపత్రం అమ్ముకున్నట్టు తేలింది. విమర్శల తర్వాత దిగివచ్చిన కేంద్రం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. పరీక్ష కేంద్రాలనే మార్చేయడం, ఎన్నికల ఫలితాల రోజే రిజల్ట్ విడుదల చేయడం.. ఇవన్నీ ప్రభుత్వ వ్యవస్థల ప్రమేయం లేకుండా జరిగేవి కావు. కానీ కేంద్రమంత్రి మాత్రం 'నిర్వహణా సంస్థ ఎన్టీయేదే తప్పు' అంటూ తప్పించుకోజూస్తున్నరు.




నీట్ పేపర్ లీకేజీలో కేంద్రానిది కాకుండా ఎన్టీ యేదే తప్పయితే..
గ్రూప్-1 పేపర్ లీకేజీ పాపం టీఎస్‌పీఎస్సీది కావాలి కదా?
మరి కేసీఆర్ ప్రభుత్వానిదే తప్పన్నట్టు అప్పట్లో ఎందుకు బురదచల్లారు?
ఇప్పుడా మేధావులు నీట్‌పై కేంద్రానిదే తప్పని ఎందుకు మాట్లాడుతలేరు?
అసలు నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ ఎందుకు పెదవి విప్పడం లేదు?

ఇది నిపుణులు, విద్యార్థి సంఘాల ప్రశ్న › 7

**6 నెలల్లో మూడోసారి!**

**రాష్ట్రంలో ఐపీఎస్‌ల బదిలీ**

**28 మందికి స్థానచలనం**

› 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 65 | 139 | 233 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 161 | 266 |


Conditions Apply.

Issued in the interest of consumers


# 9 ఏండ్ల కష్టం.. ఫాక్స్‌కాన్

## కేసీఆర్ కృషితో రాష్ట్రానికి పరిశ్రమ.. ఆగస్టులో ఉత్పత్తి ప్రారంభం

- లక్ష మందికి ఉపాధి దక్కే చాన్స్.. దేశ చరిత్రలో ఇదే తొలిసారి
- తెలంగాణకు కంపెనీని రప్పించడానికి 2015 నుంచే శ్రమ
- మహారాష్ట్రకు తరలించాలన్న కేంద్రం కుట్రలకు కేటీఆర్ చెక్
- తైవాన్‌కు మూడుసార్లు వెళ్లిన అప్పటి ప్రజాప్రతినిధులు
- నిరుడు కేసీఆర్‌తో సంస్థ చైర్మన్ యంగ్‌లీయూ సమావేశం
- కిందటి మే నెలలో కేటీఆర్ చేతులమీదుగా శంకుస్థాపన
- నేడు ఉత్పత్తులకు సిద్ధం.. తొలి దశలో 25 వేల కొలువులు



హైదరాబాద్, జూన్ 17 (నమస్తే తెలంగాణ)/(స్పెషల్ టాస్క్ బ్యూరో): నీళ్లు, నిధులు, నియామకాల పేరిట సాధించుకొన్న తెలంగాణ యువతకు భారీఎత్తున ఉద్యోగాలు కల్పించాలని 2014 నుంచే కేసీఆర్, కేటీఆర్ సంకల్పించారు. అలా తొమ్మిదేండ్ల కిందట వేళ్ల నాటిన ఓ మొక్క నేడు మహావృక్షమై ఫలాలు అందించేందుకు సిద్ధమైంది. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే గత ప్రభుత్వ లక్ష్యం మరికొద్ది రోజుల్లో సాకారం కానున్నది. తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల దిగ్గజం, యాపిల్ ఐఫోన్లను తయారు చేస్తున్న ఫాక్స్‌కాన్ సంస్థ వచ్చే ఆగస్టు నుంచి కొంగరకలాన్ ప్లాంటు ద్వారా ఉత్పత్తులు › 2వ పేజీలో




# బెంగాల్‌లో రైలు ప్రమాదం

- ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొన్న గూడ్స్ రైలు.. 9 మంది మృతి, 41 మందికి గాయాలు › 7
- పట్టాలు తప్పిన 3 ఎక్స్‌ప్రెస్ బోగీలు.. సిగ్నలింగ్ వైఫల్యమే ప్రమాదానికి కారణం?
- ఘటనపై సీఆర్‌ఎస్ దర్యాప్తు ప్రారంభం.. అనాథగా మారిన రైల్వేశాఖ: మమత

# కేంద్రం తీరు దారుణం

## నీట్‌పై 24 లక్షల మంది విద్యార్థుల్లో ఆందోళన

## పేపర్ లీక్ సమస్యే కాదన్నట్టు మాట్లాడుతున్నరు

## కేంద్రమంత్రి ప్రధాన్ వ్యాఖ్యలపై కేటీఆర్ ఆగ్రహం



*నీట్ లీకేజీ లక్షలమంది విద్యార్థులను, తల్లిదండ్రులను తీవ్రంగా కలచివేస్తున్న అంశం. దాన్ని పరిష్కరించాల్సిందిపోయి అసలది సమస్యే కాదన్నట్టుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణం.*

*-కేటీఆర్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్* › 7

# నీట్‌పై వీడని పీటముడి

- పేపర్ లీకేజీతో పరీక్ష రద్దుకు పెరుగుతున్న డిమాండ్
- కౌన్సెలింగ్ జరుగుతుందో లేదో తెలియని పరిస్థితి
- ఎంబీబీఎస్ అడ్మిషన్లపై విద్యార్థుల్లో గందరగోళం
- విద్యాసంవత్సరం వృథా అవుతుందని ఆందోళన › 7